## డిజిట్-మెరిట్

**5,566 కోట్లు**

1,11,320 మంది రైతు కుటుంబాలకు అందిన రైతుబీమా పరిహారం. కారణం ఏదైనా కావొచ్చు.. రైతు మరణిస్తే ఆ రైతు కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం.


## థర్డ్ అంపైర్



తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు పథకం ఓ అద్భుతం. ఈ స్కీమ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటి పథకాలతోనే రైతు ఆత్మహత్యలను నిర్మూలించొచ్చు. అప్పుడు యావత్తు దేశం రైతు భారతంగా మారుతుంది.

▪ అన్నా హజారే, సామాజిక ఉద్యమకారుడు

## థౌజండ్ వాలా..




కౌంట్ డౌన్ **28**

# తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | గురువారం 2 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

www.ntnews.com

I



## ఈ గౌరవం మన రైతుది

భారతదేశ రైతాంగ చరిత్రలో రైతుబంధు ఓ సువర్ణాధ్యాయం. యావత్తు దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలుస్తున్నది. 12,000 కోట్ల రూపాయలు బాజాప్తగా బడ్జెట్‌లో కేటాయించి శాసనసభలో బిల్లు పాసు చేయించి సగర్వంగా నేడు రైతుల చేతుల్లో పెడ్తున్నం. దేశం మొత్తంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలా చేయట్లేదు. మనమే శ్రీకారం చుట్టినం. ఆ గౌరవం తెలంగాణ ప్రభుత్వానిది, మన రైతాంగానిది.

▪ కేసీఆర్

**హ్యాట్రిక్ విక్టరీకి సిద్ధమవుతున్నట్టున్నారు..**
మా కుత్బుల్లాపూర్ ప్రజలు మొదటి స్థానాన్ని బీఆర్ఎస్‌కు రిజర్వ్ చేశారు. రెండోస్థానం కోసం మిగతా పార్టీలు కుస్తీ పడుతున్నాయి. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం.

# కాంగ్రెస్ గ్యారంటీలకు వారంటీ లేదు

ఫ టా ఫ ట్ — Interview

**కేపీ వివేకానందకు ఎందుకు ఓటు వేయాలి?**
ఈ ప్రశ్నకు సమాధానం చాలా పెద్దగా చెప్పాల్సి ఉంటుంది. కానీ, చిన్న ఉదాహరణ చెప్తా! కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం. మినీ ఇండియాగా అభివర్ణించొచ్చు. అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలూ ఇక్కడ కనిపిస్తారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడ జీవించడానికి అనువైన వాతావరణాన్ని కుత్బుల్లాపూర్‌లో డెవలప్ చేశాం. ఒకప్పుడు ఒకటే మండలం ఉండేది. ఇప్పుడు మూడు మండలాలు, మూడు మున్సిపాలిటీలు చేసుకున్నం.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి కేపీ ఏం చేశారు?**
కుత్బుల్లాపూర్‌లో ఒకప్పుడు ట్యాంకర్లు క్యూలు కడుతుండే! ఇప్పుడు ఇంటింటికీ నల్లా వచ్చింది. ఆగకుండా నీళ్లొస్తున్నయ్. ఇక్కడ ఉండేవాళ్లలో కార్మికులు, కష్టజీవులే అధికం. సుస్తీ చేస్తే



కేపీ వివేకానంద

వందలు, వేలు ఖర్చు చేయలేరు. వారి కోసం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. ఐదువేల డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినం. రేపు గెలిచాక మరిన్ని ఇస్తం.

**మొన్న కూన శ్రీశైలం గౌడ్ మీద చేయి చేసుకున్నారు.. ఎందుకు అంత దూకుడు?**
బీజేపీ నేతగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న ఆ వ్యక్తి తన స్థాయి మరచిపోయి మాట్లాడారు. ఈ లోకంలో లేని నా తండ్రి మీద కామెంట్లు చేశారు. ఆగలేకపోయా! బట్.. అలా చేసి ఉండకూడదు.

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి మీ కామెంట్..**
ఇన్నేండ్లూ ఏం చేయలేకనే ఇప్పుడు గ్యారంటీలు అని మోసం చేస్తున్నారు. మేమిచ్చిన ప్రతి హామీనీ నిలబెట్టుకున్నం. మా నాయకుడు మ్యానిఫెస్టోలో పేర్కొనని సంక్షేమ పథకాలు కూడా అమలు చేసి చూపించారు. కాంగ్రెసోళ్లు ఇచ్చే గ్యారంటీలకు వారంటీ ఉండదు.

**ఈ ఎన్నికలు ఎలా ఉండబోతున్నాయంటారు?**
నా మాట కన్నా.. ఈ రోజు సోషల్ మీడియాలో ఒక పాట బాగా వైరల్ అవుతుంది. 'కేసీఆర్ పిలుపున్న దిర రామక్క.. తెలంగాణ గెలుపున్నది రామక్క' పాట ఎన్నికల ఫలితాలను చెబుతున్నది. తెలంగాణ అంటే బీఆర్ఎస్. రాష్ట్రాన్ని తెచ్చినం. అభివృద్ధి చేస్తున్నం. మళ్లీ గెలుస్తున్నం.

▪ సుంకరి

## ఖుల్లం ఖుల్లా

*హింసా రాజనీతికి మీది అందె వేసిన 'చెయ్యి'*
*మీకోసం వేచి ఉంది మీరే తీసిన గొయ్యి*
*ఎన్నాళ్లు సాగుతుంది మీ హింసోన్మాదం*
*మెలకువతోనే ఉన్నారు తెలంగాణ వీరజనం*

*వెన్నుపోట్లు చాలనట్లు కత్తిపోట్లకు దిగారా*
*ఎన్నికల్లో గెలవలేక హింసకు పాల్పడ్డారా*
*నెత్తుటేర్లు పారించినా ప్రజాస్వామ్యం చావదు*
*ఉక్కు సంకల్పంతో నిజం గెలవక మానదు*

... దండమూడి శ్రీచరణ్




అసలు ముచ్చట

# కలలుగన్న తెలంగాణ కండ్లారా చూస్తున్నం

**1969 ఉద్యమకారుల మాట**

- తొలిదశ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిన్నం
- 45 ఏండ్లు గోసపడ్డం.. పనుల్లేక భీవండి పోయినం
- తెలంగాణ వచ్చాకే ఊళ్లు బాగుపడ్డయ్
- రైతు మంచిగైండు.. ఊరు పచ్చవడ్డది

**ఉద్యమాల గడ్డ జగిత్యాల బిడ్డలు వీళ్లు. 'మా తెలంగాణ మాగ్గా వాలె' అన్న మల్యాల వీరులు. 1969 ఉద్యమంలో కాలుదువ్విన యువకులు. ఏడు పదుల జ్ఞాపకాల పెద్దల మాటలు.. నిన్నటి, నేటి తెలంగాణను కండ్లకు కట్టే సాక్ష్యాలు. తొలి తెలంగాణ పోరాటంలో పిడికిలెత్తి కదిలారు. మలి దశ తెలంగాణ పోరాటంలో భుజం కలిపారు. ఈ జన్మలో సాకారం కాదనుకున్న తెలంగాణ చూశాం. తాము కలలుగన్న అభివృద్ధిని కండ్లారా చూస్తున్నామంటున్నారు. కేసీఆర్ పాలన పల్లె రూపులు, రైతు రాత మార్చిందని మనసులోని మాటలెన్నో చెబుతున్నారు.**

**మిట్టపల్లి సుదర్శన్ (సర్పంచ్, మల్యాల):** తెలంగాణ ఆవిర్భావం తర్వాతనే మా ఊరు అభివృద్ధి బాట పట్టింది. ఒకప్పుడు సాగునీరు ముచ్చటనే లేదు. తాగునీళ్లు వచ్చేవి కావు. రోడ్ల మాట దేవుడెరుగు! దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ, మనకు కాదు అన్నట్టుండేది!

**వడ్డేపల్లి రాజయ్య (రిటైర్డ్ టీచర్):** ఊరు ముచ్చట పక్కన పెట్టు! గోదావరి నీళ్లు ఎన్నడైనా కండ్ల జూసినమా?! నీళ్లన్నీ సముద్రం పాలయ్యేది కదా. మన పొలాలేమో బీడుగా ఉండేటియి. పంటల్లేక పనులు ఉండకపోవు. భూములున్నోళ్లు కూడా దేశం బోయి బతకంగ ఎంత మందిని చూడలే!

**లక్ష్మీనారాయణ (రిటైర్డ్ ఫారెస్ట్ కన్జర్వేటర్):** ఎవ్వరు పట్టించుకోక... అప్పట్ల తెలంగాణ బతకనీకి దేశం బోయింది.


**వద్దకొండ భూమరాజం:** బువ్వకు లేక భీవండి, బొంబాయి, దుబాయి పోయి బతికితిమి. గంత దూరం పోయినా.. గొప్పగ బతికినమా అంటే, అదీ లేదు. పొట్టకూ, బట్టకే ఎల్లేది. సదువులేదు. కొలువుల్లేవు.

**లక్ష్మీ నారాయణ:** ఈ బాధలు భరించలేకనే కదా.. 1969ల తెలంగాణ ఉద్యమం వచ్చింది. అప్పట్ల నేను జగిత్యాలల ఇంటర్ సదువుతుంటి. 'ప్రభుత్వం మనల్ని పట్టించుకోలే. చిన్నచూపు చూస్తుండే. 'తెలంగాణ వొస్తనే మన బతుకులు బాగుపడతయ'ని మా సీనియర్లు చెప్పేటోళ్లు! మా క్లాస్ పోరగాళ్లమంతా వాళ్లతో కలిసి ఉద్యమంలో యాక్టివ్‌గా పాల్గొన్నం. ధర్నాలు, రాస్తారోకోలు చేసినం. జగిత్యాల పోరు జోరైందని సర్కార్ పగబట్టింది. కానీ, మన గోస వినలే! పోలీసులు లాఠీచార్జీ చేసిన్రు. అరెస్ట్ చేసిన్రు. పోరగాళ్లను ఆపుడు కష్టమని కాలేజీలే మూసేసిన్రు.

**రాజయ్య:** అవును నారాయణ! 54 ఏండ్ల కిందటి ముచ్చట. అప్పట్ల ఏడెనిమిది నెలలు పోరాటం చేసినం. మన కాలేజీ పోరగాల్లం తక్కువ లడాయి చేసినమా?! పిల్లగాళ్లను తీస్కవోయి రోడ్లమీద అడ్డంగ కూసునేది. ఒక్కటే నినాదం.. 'మా తెలంగాణ మాగ్గావాలె' అని పోరాటం చేసినం. చెట్లు, మొద్దులు రోడ్లకు అడ్డంగా పడేసి రాస్తారోకో చేసేటోళ్లం. బజార్లల్ల కరెంటు స్తంభాలకు ఉన్న బుగ్గలు పలగ్గొట్టినం. పోలీసులు ఎన్నిసార్లు లాఠీచార్జీ చేసిన్రో! వాళ్లకు దొరక్కుండా గల్లీల పడి ఉరికేది. మల్లొచ్చి లొల్లి షురూ చేసేది.

**సుదర్శన్:** తెలంగాణ అంటే అప్పుడొక క్రేజ్. నేను తొమ్మిది సదువుతాన్న. మల్యాల బడిల మాకు తోచినట్లు చేశినం. బస్సు అద్దాలు పగులగొడితే, హర్తాల్ చేస్తుండే! తొమ్మిదో తరగతి పిల్లగాన్ని అని చూడకుండా పోలీసులు నన్ను జైల్లో పెట్టిన్రు.

**రాజయ్య:** ఇంత పోరాటం చేస్తే ఏమైంది? ఆంధ్రోళ్ల పాలన ఆగలె. ఇగ తెలంగాణ రాదనుకున్నం. ఎట్లనో కొట్లాడి తెచ్చుకున్నం. తెలంగాణ వచ్చిన్నాడు ఎట్లుండే! రోడ్లు సక్కగ ఉండకపోతుండే! ఈ పదేండ్లలో మస్తు మారింది. ప్రతి ఊళ్ల దూరం నుంచే మిషన్ భగీరథ ట్యాంక్ కండ్లపడతున్నది. ఊరూరా హరితహారం మొక్కలు స్వాగతం పలుకుతున్నయ్. ప్రతి ఇంటి ముందు నల్లా. రాత్రయితే స్తంభాలన్నీ బుగ్గలతో వెలిగిపోతున్నయ్!



మల్యాల గ్రామం

**సుదర్శన్:** నేను కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్ పార్టీల్లో పని చేసిన. మూడు పార్టీల తరఫున సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచిన. మల్యాలకు సర్పంచ్‌గా చేయడం ఇది ఆరోసారి. ఒకప్పుడు మన ఊరికి నిధులు తీసుకురావాలంటే హైదరాబాద్‌కు వందసార్లు పోవాల్సి వచ్చేది. లక్ష రూపాయలు తేవాల్నంటే యుద్ధమే. అసొంటిది ఈ నాలుగేండ్లల మా ఊరికి పది కోట్ల రూపాయల నిధులు తెచ్చినం.

**లక్ష్మీనారాయణ:** సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్లె తెలంగాణ ఇంత మంచిగైంది. నేను ఊళ్లన్నీ తిరుగుతుంటా! ఊళ్లన్నీ మా ఊరి తీరుగనే బాగుపడ్డయ్. నీళ్లకు కరువు లేదు. పొలాలన్నీ పచ్చగ పండుతున్నయ్. ఫ్రీ కరెంట్‌తోని రైతుల బాధలు తీరినయ్. రైతుబంధుతో అన్నదాతలు బాగువడ్డరు. ముసలవ్వలు, వితంతువులు పింఛన్లతోని సంతోషంగా బతుకుతున్నది ఇప్పుడే.

**సుదర్శన్:** ఈ రోజు మన రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉండడానికి కర్త కేసీఆరే! తెలంగాణకు దశ, దిశ నిర్దేశించిన కేసీఆర్ నిజంగా దేవుడే! తెలంగాణ ఊరంటే భగీరథ నీళ్లు, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, సీసీ రోడ్లు, కరెంటు లైట్లు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు ఇన్ని సౌలత్‌లు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రిదే.

**లక్ష్మీనారాయణ:** తెలంగాణ వస్తే మన నిధులు మనకు దక్కుతయన్నరు. ఆ ఫలితం చూస్తున్నం. చేనేత కష్టాలు నేనూ అనుభవించిన. చిన్నప్పుడు భీవండి పోయిన. దశాబ్దాల పాటు తెలంగాణది వలస బతుకే. ఊళ్లకు ఊళ్లే ఖాళీ అయినయ్.


**సుదర్శన్:** మాతోపాటు ఓ పది మందికిపైగా కార్మికులు మా ఇంట్ల మగ్గాల మీద పని చేసేది. నేనూ భీవండి, దుబాయ్ పోయిన. ఆ బాధలు పగోనికి గూడ రావొద్దనుకుంటం. అసొంటి బాధలు పోతున్నయంటే ఎంత బాగున్నమో!

**భూమరాజం:** నేను బహ్రెయిన్‌కు పోయిన. నాలుగేండ్లు అక్కడ పని చేసిన. ఇప్పుడందరూ తిరిగొస్తున్నరు. ఇక్కడ పనికి కొదువ లేదు. ఎక్కడెక్కడి నుంచో చుట్టుపక్కల టౌన్లల్ల పని కోసం వస్తున్నరు. ఇట్ల మారుతదని అనుకోలే.

**లక్ష్మీనారాయణ:** అసలు ముచ్చట చెప్పాలా! తెలంగాణ అభివృద్ధి అంతా నీళ్లల్లనే ఉంది. తెలంగాణ ఉద్యమ నినాదమే అది. అది గట్టిగ పట్టుకున్నడు కేసీఆర్. ఇప్పుడు నీటి సమస్య పోయింది. వ్యవసాయం మారిపోయింది. మిషన్ కాకతీయ మొదలువెట్టిన కాడి నుంచి నీళ్లు లేవన్న మాటే రాలే. కరెంటు తిప్పలు పోయినయ్. రైతుబంధు వస్తంది. రైతు బాగుపడటంతో మిగతా పనుల వాళ్లు బాగున్నరు. ఒక్క మాటలో చెప్పాలంటే.. 1969లో ఏ తెలంగాణ కోసం మేం పోరాడినమో.. అంతకన్న గొప్ప తెలంగాణ ఇప్పుడు కండ్లముందున్నది.

... నాగవర్ధన్ రాయల

## ఎటమటం !



# కోతల రాయుళ్లు

**కాంగ్రెస్** పార్టీ అధికారంలోకి వచ్చాకే గడ్డం తీస్తానని గత ఎన్నికల్లో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతిన పూనితే, కొడంగల్‌లో గెలవకపోతే రాజకీయాలు వదిలేస్తానని ఇప్పటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. ఈ సారి హుజూర్‌నగర్‌లో 50 వేలకు మెజారిటీ తగ్గితే రాజకీయం ఊసెత్తను అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఉన్నంత వరకు గాంధీభవన్ మెట్లు ఎక్కే ప్రసక్తే లేదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి శపథం చేస్తే, రేవంత్ ఒక చీటర్...ఆయన వద్ద పని చేయడం కంటే రాజకీయాలు వదిలేయడం బెటర్ అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మండిపడ్డారు. ఒక దుర్మార్గుడు, ఒక నీచుడు, ఒక నికృష్టుడు పార్టీలో ఉంటే ఎంత? పోతే ఎంత? అని రేవంత్‌రెడ్డి గాండ్రించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నా...వారు ఆమోదించినా, ఆమోదించకపోయినా వారం రోజులు చూసి నేనే కొత్త పార్టీ పెడతానని జగ్గారెడ్డి గడ్డం ముడేసి మరీ ప్రతిజ్ఞ చేశాడు. ఇలా కాంగ్రెస్‌లో నేతల మాటలు కోటలు దాటతాయి. అయితే దేనికీ కట్టుబడి ఉండకపోవడమనేది వారికే సొంతం. ఇంతకూ ఆరు గ్యారంటీలు కూడా ఈ బాపతేనా?. దీనికి రేవంత్‌రెడ్డి గతంలో చెప్పిన సమాధానం ఏమిటంటే....ఎన్నికల్లో గెలువడానికి ఎన్నో అబద్ధాలు చెబుతుంటాం. అవన్నీ పట్టించుకుంటే ఎట్ల? అన్నదే. తస్మాత్ జాగ్రత్త ఓటరన్న.

▪ వెల్జాల

## సామాన్యుడి మాట



### సిగలు పట్టుకుంటలే.. సిగాలు ఊగుతలే

నీళ్ల లేక అప్పట్ల మస్త్ ఇబ్బందులు వడ్డం. మా కాలనీల 250 గడపలున్నయ్. పబ్లిక్ నల్లా దగ్గర బిందెలు ఒకదాని వెనుక ఒకటి పెట్టేది. మనవంతు రావాల్నంటే రెండు, మూడు గంటలు పట్టేది. అందుకని బిందెను వరుసల పెట్టి వేరే పని సూస్కునేది. ఒక్కోపాలి నల్ల కాడ మస్త్ లొల్లి వెట్టుకునేది. సిగలు సిగలు పట్టుకున్న సందర్భాలు గూడ ఉన్నయి. శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్నప్పుడు వస్తే రోడ్డు మీద బిందెలువెట్టి అడ్డం తిరిగినం. అయినా మా గోస తీరలే. తెలంగాణ అచ్చినంక ఆ బాధలు వోయినయి. ఇంటింటికీ నల్లా నీళ్లొస్తున్నయ్. ఈ నీళ్లు అమృతం లెక్కున్నయ్. ఇప్పుడు నీళ్ల లొల్లి బందయింది. సిగాలు ఊగుడు, సిగలు పట్టుకునుడు బందయింది.

**బత్తుల విజయలక్ష్మి, గృహిణి, మంథని, పెద్దపల్లి జిల్లా**